# ప్రత్యేక విజన్‌తో మహేశ్వరం అభివృద్ధి

- విద్యాశాఖ మంత్రి పీ. సబితాఇంద్రారెడ్డి

- మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కందుకూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మీర్‌పేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్న మేయర్ దుర్గాదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి



కందుకూరు, కొత్తగూడలో అభివద్ధి పనులను ప్రారంభిస్తున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్‌రెడ్డి

బడంగ్‌పేట్/కందుకూరు, అక్టోబర్ 5: సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని ప్రత్యేక విజన్‌తో అభివృద్ధి చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి పీ. సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుధవారం రాత్రి రూ. 2.38 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రజలే నా బలం, బలగం అని పేర్కొన్నారు. స్థానికంగా 11 చెరువులను సుందరీకరణ చేశామన్నారు. వరద ముంపును నివారించడానికి నాలాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యల కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. అర్బన్‌పార్కులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆమె స్పష్టం చేశారు. కొత్తపేట్ వద్ద నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. మేయర్ దుర్గాదీప్‌లాల్‌చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### కుమ్మరి సంఘం భవనానికి స్థలం కేటాయించాలని మంత్రికి వినతి

బాలాపూర్ మండలంలో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కుమ్మరి సంఘం మండల నాయకులు గురువారం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి వినతిపత్రం అందజేశారు. బాలాపూర్ మండలంలో కుమ్మరి సంఘానికి ఆత్మగౌరవ భవనం లేదన్నారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు బాలయ్య, యాదయ్య, నాయకులు చంద్రయ్య, బాల్‌రాజ్, ప్రశాంత్, రవింద్ తదితరులు ఉన్నారు.

### కందుకూరు మండలంలో రూ. 7.56 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి కందుకూరు మండలంలోని కొత్తగూడ, జైత్వారం, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్ గ్రామాల్లో రూ. 7.56 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మూడు కులసంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల దీవెనలు కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతి పక్షాలకు మింగుడు పడటం లేదన్నారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి పనులు కొనసాగుతాయని చెప్పారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. వారికి ఢిల్లీ చుట్టూ తిరగడం తప్ప, అభివృద్ధి పట్టదని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆచరణలో అమలు కాని వాగ్దానాలు చేస్తున్నారని, వారి మాటలను నమ్మితే మోసపోతామని పేర్కొన్నారు.నాయీబ్రహ్మణ, గిరిజన, కుమ్మరి సంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. కులవృత్తులను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డీ. చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు క్రిష్ణారాంభూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ ఇందిరమ్మాదేవేందర్, జయమ్మ రాజు, దీక్షిత్‌రెడ్డి, సామ ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, పారిజాతం, విఘ్నేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, సదానంద్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తాసీల్దారు గోపాల్, ఎంపీడీఓ వెంకట్‌రాములు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : మంత్రి



కొత్తగూడలో క్రీడల కిట్లను అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 5 : యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని కొత్తగూడలో వాలీబాల్, క్రికెట్ కిట్లను ఆమె యువకులకు అందజేసి మాట్లాడారు. క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ మరమ్మతులు

ఆర్కేపురం, అక్టోబర్ 5 : అష్టలక్ష్మి 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అష్టలక్ష్మి దేవాలయం, వాసవి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## 8వ డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అర్జున్

బడంగ్‌పేట, అక్టోబర్ 5 : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో విద్యాశాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తెలిపారు. శ్రీ మారుతీనగర్ నుంచి జర్నలిస్టు కాలనీ, నైన్‌హిల్స్, లిబ్రా కాలనీలు, శ్రీనిలయంలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. కాలనీల్లో సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



మహేశ్వరంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన గ్రాండ్ ఎరిన్య స్పోర్ట్స్ కౌంటీ క్లబ్ డైరెక్టర్ వంగ అరుణాసుధీర్‌రెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 5: క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యమని గ్రాండ్ ఎరిన్య స్పోర్ట్స్ కౌంటీ క్లబ్ డైరెక్టర్ వంగ అరుణా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరంలో ఎంఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూజిలాండ్ హాట్‌హక్స్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంఎస్‌కే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు అంతర్జాతీయంగా ఎదగడానికి క్రీడాకా రులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వారం రోజుల పాటు జరిగే క్రీడల్లో నైపుణ్యం గల క్రీడాకారులుగా తయారవుతారని పేర్కొన్నారు. హాట్‌హక్స్ వర్సెస్ ఎంఎస్‌కే క్రికెట్ అకాడమీ టీంలు పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విజయం సాధించా లని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మనోజ్‌సాయి, క్యాంప్ మేనేజర్ అశ్విన్, టెక్నాలజీ ఇన్‌చార్జి రాజ్‌కుమార్ న్యూజిలాండ్, ఎంఎస్‌కే జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం అభినందనీయం



నందూనాయక్

ఆర్కేపురం, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో నందు ఆర్మీ అకాడమీ విద్యార్థులు సత్తా చాటినట్లు అకాడమీ డైరెక్టర్ నందూనాయక్ తెలిపారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నందు ఆర్మీ అకాడమీలో ఉచితంగా గ్రౌండ్ ప్రాక్టీస్ చేసిన విద్యార్థులు సుమారు 550 మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. భవిష్యత్ లోనూ అనేక మంది విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి ఉద్యోగులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

## ఇల్లులేని నిరుపేదలకు స్థలాలు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.గోపాల్

ఆర్కేపురం, అక్టోబర్ 5 : రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల ఆదరణ చూరగొంటున్న సీఎం కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గంలోని ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గో పాల్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వేలాది పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేసిన ప్రభుత్వం నియోజకవర్గంలోని పేదలకు న్యాయం చేయాలని కోరారు. గురువారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఇస్కఫ్ ఆధ్వర్యంలో ఐతగోని పాపయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంతింటి కల ఉంటుందని, కలను సాకారం చేసు కునేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి సబితాఇంద్రారెడ్డికి విన్నవించామని చెప్పారు.

సమావేశంలో మహబూబ్, మున్నాబాయ్, షకీల్, జి.యాదయ్య, ఇస్మాయిల్, ఇన్సాఫ్, నబీబ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.




